చిన్నకథ

"చూశావా తల్లీ! తెక్కాడితే నాని తొక్కు. ఇప్పుడు కదా మా ఇద్దరికీ, ఈ పిల్ల ఒక్క పని చుట్టూనే కూచుంది. చదువుద్దిట. చదువు...

"ఫర్వాలేదమ్మా! వద్దంటే ఎందుకే దాని వాళ్ళు పని చేయిస్తారంటావు"

"బాగుం దమ్మోయి నీ వరస. పూటకి గతి లేదు నడుగు లేలా పసి యమ్మా; ఈ మొండిది వసేమిరా పని చెయ్యవని అంటుంది: ఏంచెయ్యనూ అంట. రంగయ్య మావోడే?" అంటూ పిరమ్మ అడుగు మీద వతికిలబడి దూరంగా అరుగు దగ్గర నిలబడిన కూతుర్ని చూసి— "రాపిస్తా మావ రాసి! నీవుచిల్లనూ: చదువ నీబతుక్కి" అంటూ కోపంతో చేతులు తిప్పుతూ అరిచింది.

తల్లి, పట్నం నాని ఆ ఊరి కంతటికీ రంగయ్య మావ పేరు పొందినవాడు. ఎవరికీ, ఏ సందేహాలు కలిగినా, రంగయ్యమావ తీర్పు ఎలానిందే, అందరిలో కలిసి డబ్బు గలవాడినే గర్వం కాస్త కూడా లేకుండా అందరి బాధలు వెత్తిన వేసుకుని తిరుగుతాడు రంగయ్య. జీతం బత్తెం లేని పనులలో ఒక్క నిమిషమన్నా తీరదు రంగయ్యకి అందరికీ తల్లో నాలికలా తిరిగే రంగయ్యకి తన ఇంటి సమస్య మాత్రం తీరనిదే అయిపోయింది. ఉన్న ఒక్క కూతుర్నీ కలిగిన ఇంట్లో ఇవ్వాలని రత్తమ్మ విద్య కలిగిన వాడి కివ్వాలని రంగయ్య. వీరి వాదనలు ఎటూ తెగక ఎదిగిన పిల్లకి ఏ సంబంధం వచ్చినా రంగయ్య ఎటూ తేల్చలేక బాధ పడి పోతున్నాడు. బయట అందరికీ రంగయ్య ఆలోచన నరుడనీ, మంచి తెలివి కలవాడనీ, ఎవరికి ఏ ఆపదలు వచ్చినా, ఎటూ తేలని సమస్యలు వచ్చినా ఇట్టే తీర్చగలడనీ అమిత నమ్మకము. ఇంట్లో మాత్రం రత మ్మకి రంగయ్య అంటే పిమ్మాత్రం నమ్మకమూ లేదు అతను ఏం చెప్పినా వాదనలోకి దిగి అవునన్న దాన్ని కాదని వాదిస్తుంది.

చుట్టు పదిమందితో దీపాల వేళ రంగయ్య ఇంటికి వచ్చి అరుగు మీద కూచున్నాడు. రంగయ్య లాగానే పిరమ్మ శేచి నిలబడి ఒక్క సారిగా తన పొద వెళ్లబోసుకుంది. రంగయ్య పొగాకు తీసి తీసి ముడుస్తూ "ఏం పిల్లా! చదువుకుని దొరసాని వవుతావా? వంతులమ్మకి చెప్పాలే బడికి పంపు పిరమ్మా? "అది వద్దంటున్నా" నించదువు తుంది. ఎలా జరుగుతుంది. ఎవరు చదివిస్తారు అంటూ పిరమ్మకి శ్లంతవి చేసి తరిచి తరిచి అడిగింది మళ్లీ. "నువ్వు చేస్తున్నావుగా పని పాపం దా న్నెందుకు చంపుతావు, నే చూస్తాగా: బడికి పంపెయ్యి "అంటూ అతినిబ్బరంగా చెప్పిన రంగయ్య మాటలు విని పసిపిల్ల పార్వతి సంతోషంతో పరుగెత్తింది. రంగయ్య మాటకు తిరుగు లేదన్నట్లు ఏంచెయ్యలేని స్థితిలో బిత్తర పోతూ రమ్మ రత్తమ్మని దిగులుగా చూసింది.

అందరినీ సాగ పంపిన తర్వాత రంగయ్య లోపలికి వస్తూ, చింత గింజలు ఆరగ దీస్తున్న కూతుర్ని

"ఏం మసలమ్మా తల్లీ! దీపాల వేళ పుస్తకం ముందు పిదన్నా చదవ రాదు."

పువ్వును చదువుతుంది. దాని సంగతేగా ట్టింది. ఏదో అంటార్లే ఇంటికి...పొరు అవీ అల్లా ఉంది నా బతుకు."

అబ్బబ్బ ఎప్పుడూ ఒకటే సోరేనా? ఏం అంటున్నదీ నీ నోటికి తెలియకుండా ఉంది.

"ఏదో గీతలో లేంది గిల్లుకుంటే వస్తుందా?" అంటూ తుండు బుజాన్న వేసుకుని నవారు మంచం వాల్చుకుని ఆకాశం వైపు చూస్తూ పడుకున్నాడు. రంగయ్యని అన్నానికి రమ్మన డానికి తల్లి కూతళ్లకి ధైర్యం లేకపోయింది ఆ రాత్రి.

* * * *

"ఏం! పిరమ్మా! ఇంత ఆలస్యంగా వచ్చావు. వాళ్లంత వచ్చేవేళ అయింది. ఆపూలు దండగుచ్చితే త్వరగా" అంటూ రత్తమ్మ చాల వ. తొందరలో పెళ్లి వారు వస్తున్నారనే ఆదుర్దాలో, అటుఇటు తిరుగుతూంది.

"ఈ ఊరేనా? అత్తా."

"నీ మొహంలా ఉంది. ఈ ఊరిలో అంత



ద్వితీయ పంచవర్షి ప్రణాళికపై ప్లానింగ్ కమిషన్ చెయిర్మన్, సభ్యులు న్యూ ఢిల్లీలో సోమవారంనాడు సంతకాలుచేశారు. ప్రధాని నెహ్రూ (చెయిర్మన్) సంతకం చేస్తుండడం ఈ చిత్రంలో చూడవచ్చు

"అనుకోని సంఘటన"

మాత్రం పిల్లవాడున్నాడా పిరమ్మా? మా పిల్లకి తగిన సంబంధం రావాలంటే పట్నం నించే. ఎంతో చదివాట్ట.

"అవునులే, ఎవరేనిటి స్థితి మంతులా?"

"ఇంత అంత కాదమ్మోయి. ఎంతో కలిగిన వాళ్లు. ఒక్కడే ఒక్కడు. ఇల్లుమాత్రం ఉందిట."

"స్థిరమేనా? బండి పంపారా అత్తా"

"మీ మామ వెళ్లారు. రాబొతకాలం రాకుండా పిల్లని చూస్తారుట. ఏదీ! ఇంకా రాలేం. రాలే త్వరగా బడ అల్లుతాను, నాగరం. ఏదీ?"

"ఏదమ్మా నరమా, ఎంత నెమ్మదమ్మా ఈ పిల్లకి"

"వచ్చేకారు అత్తోయ్, బండి ఆదిగో" అంటూ పూలదండ నరమా చేతిలో పెట్టి పిరమ్మ లోపలి వైపు వెళ్లి తలుపు వాటుగా నిలబడి వచ్చే వారిని చూస్తూంది.

పెళ్లికొడుకు వెంట తల్లిని చూసి రత్తమ్మ ఎదురుగా వెళ్లి పిలుచుకు వచ్చింది. సిగ్గుపడుతూన్న నరమని వచ్చిన ఇద్దరూ పరీక్షగా చూసి ఇంక వేళతా మన్నారు. రత్తమ్మ ఏం అనటానికీ లేకుండానే అర గంటలో వాళ్లు బండి ఎక్కి వెళ్లి పోయారు. రంగయ్య వాళ్లని వీధి చివర దాకా సాగనంపి ఇంటికి వచ్చాడు.

"పిల్లవాడు చాల బాగున్నాడు. మన పిల్లకి ఈడుజోడు ఎంతో ముచ్చటగా ఉంటుంది. ఏమన్నారేం?"

"అప్పుడే ఏమంటారు, వాళ్ల వాళ్లంటికి వెళ్లారు. రేపు వెబుతామన్నారు. మనకే ఇష్టం అయితే రేపే తాంబూలాలు ఇస్తా మన్నారు."

"ఇంకేం మరి, నాకు మాత్రం ఎంతో నచ్చింది ఈ సంబంధం. వద్దని వాదించక నిశ్చయం చెసెయ్యండి. ఏమంటావు పిరమ్మా"

"నాకేం తెలుస్తుంది అత్తా."

"ఏం మావా నీకేలా వుంది?"

"నాకేం నచ్చలేదు పిరమ్మా: కలిగిన వాళ్లే గాని ఏదో కొరత కనపడుతూంది నాకు. అమ్మాయ్ నీకు నచ్చాడా పిల్లవాడు"

"దాని మొహం దానికేం తెలుసు, ఏంకొరతలు కొల్పారేం వాళ్ల ముఖాల్లో, అంతా బేష్టంగా ఉంది"

"ఇదిగో నాతో వాదించకు, ఆమ్మాయికి ఇష్టం అయితే నేనేం చెప్పను. నీకొద వాచెయ్యి"

"ఆనక ఒప్పులే అత్తా? ఈలోగా నిశ్చయం చేసెయ్యండి."

"పిరమ్మా, పార్వతి చదువు ఎలా ఉంది?"

"ఏనిటో మావా, వంతులమ్మ పిల్ల చదువు చూసి మురిసి పోతోంది. నై చదువులకి పట్నం పంపుతాను అంటూంది".

"పంపనీ, నీ అదృష్టం బాగుంటే మంచి ఉద్యోగం చేసి నీ కింత పెడుతుంది. పట్నంలో ఎటు చూసినా చదువుకున్న పిల్లలే, అంతా ఉద్యోగాలు చేస్తూనే ఉంటారు."

"నాకేం తెలియదు మావా; పిల్లని ఒంటిపు ఎలా పంపనని నాబెంగ. చూద్దాంలే ఇంకా ఈ ఏడాది దాటాలి కదా" అంటూ పిరమ్మ గుమ్మం

శ్రీమతి
కొమ్మూరి పద్మావతీదేవి

దాటగానే రత్తమ్మ రంగయ్య మీద కోపంతో వాపని మూలకి విసిరి పారేసి, వెంబనే ఎత్తి పడ వేసి

"ఆయ్యో నామతిమండా నాగరం ఏదే నరమ నీచేతికి ఇచ్చానా"

"నాకివ్వండే" అంటూ నరమ తల్లి కోపం చూసి తండ్రి వైపు తిరిగి నవ్వుతూ తోటలోకి వెళ్లింది.

"ఎక్కడా లేదు. ఎవరి ఏనంటు, ఇక్కడే పెట్టాను, పెళ్లివారు రాగానే మరిచేపోయా."

"ఇక్కడ పెడితే ఎక్కడికి పోతుంది వెతుకు"

"అంతా వెతికా కనపడందే, ఎవరికి ఏంపోయే కాలం వచ్చిందో తీసుకుపోయారు."

"ఎందుకే ఊరి వాళ్లని అంటావు. ఏమూలో ఉంటుంది చూడు నరీగా."

"ఎవరినీ అనకూడదు, అదే ఆ పిరమ్మ ఇక్కడ నిలబడింది. దాని పనే, ఎలా పోతుందంట. రెండు వందల సొమ్ము ధాన పోశేగా:

"పిరమ్మ బీదదనేనా వీకళ్ల అటు పోయాయి. కూటికి బీదగాని కులంలో బీదకాదు తెలుసా బాగా బతికిన పిరమ్మని అన్నావంటే బాగుండదు. ఆతర్వాత నాలుగు మూలలా చూడు నాగరంపోయిన గొడవలో పెళ్లి ప్రస్తావనే మరిచి అందరినీ నానా మాటలు దులిపింది రత్తమ్మ. ఎలా చెవిన పడిందో పిరమ్మ నివ్వది. ఉరు ఉరంతా ఒక్కసారిగా చెప్పుకున్నారు. ఎవ్వరికీ ముఖం చూపించ కుండా ఏడ్చి ఏడ్చి కుమిలి పోయింది పిరమ్మ. రంగయ్య ఎంత చెప్పినా రత్తమ్మ చెవిని పెట్టుకోనే లేదు. పోయిన సొమ్ముబోగా అవశకునంగా అనుకున్నవాడు ఒక్క రంగయ్య మాత్రమే. బియ్యం బస్తా వెనక నాగరం నరమునే దొరికింది.

నరమ పెళ్లి వాలా వైభవంగా జరిగింది. రంగయ్యకి ఇష్టంలేకపోయినా ఈ సంబంధం తప్పు లేదు. ఎన్నేళ్ల నించో తీరనిసమస్య రంగయ్యకి తీరి పోయింది. నరమ అత్త వారింటికి ఆ ఏడే వెళ్లి పోయింది. ఇంట్లో ఏశుభ కార్యం పండగలు అయినా పిరమ్మ లేందే రత్తమ్మకి మనసొగేదే కాదు. అలాటది పిల్ల పెళ్లికి పిరమ్మ రానేదు. రత్తమ్మ పిలవలేదు, పిలిచినా రాదని రత్తమ్మకి తెలుసు ఊరి వివర సాగిపోయే బండిలోని నరమని చూసి కంటు తడిపెట్టుకుంది. తనపిల్లతో పాటు పెరిగిన నరమ, చిన్నప్పటి నించీ తన వెంటనే తిరిగే నరమ అత్త వారింటికి వెళ్లడం పిరమ్మ భరించలేక బండి వెళ్లగానే కొంగుతో కన్నీళ్లు తుడుచు కుంటూ గుడిసెముందు కూచుండిపోయింది. ఉన్న ఒక్క కూతురూ అత్తారింటికి వెళ్లేనరికి ఇల్లంతా చిన్న పోయింది. రత్తమ్మకి పిల్ల మీద లేంగ ఎక్కువయి పోయింది. రంగయ్య ఊళ్లో ఉన్న పనులతో తీరికన్నమాట లేదు. ఎప్పుడో ఎండవేళ వచ్చి కాస్త ఎంగిలి పడి మళ్ల పనుల మీద తిరుగుతున్నాడు. రోజులు, వారాలు, నెలలు— గిర్రున తిరిగి పోతున్నాయి. పండగలకి కూడా నరమని అల్లుడు పంపలేదు. రత్తమ్మ పోరు పడలేక తనే వెళ్లి పిలిచాడు. నరమ రానని చెప్పేసింది. కాపురానికి వెళ్ళి నాలుగేళ్ళయింది. ఎందుకని పుట్టింటికి రావడం లేదని అమ్మలక్కలంతా ఆలోచనలు చేశారు. తన్నుగా వచ్చి రత్తమ్మనే అడిగే ధైర్యం ఎవ్వరికీ లేదు. గజ్జల గుర్రంలా తిరిగే రత్తమ్మ గంగి గోవయి పోయింది. ఆ దోవన ఎవరు పోతున్నా మొహం వాచి నట్టు పిలిచి పలకరిస్తూ కాలక్షేపం చేస్తూంది.

"ఏం, రావడం మానేశావు పాపమ్మా!"

"పండిన్లే అల్లుడు కూతురూ వస్తున్నారు, ఇంట్లోనా పనివుంది, నువు తిరికేదమ్మా; నరమా ఊపందక్కర్లా వస్తుందా?"

"ఏమానమ్మా" తమరెల్లేటూరు అల్లుడికి సరిపోదులు, పిల్ల బక్కదే ఎలా వస్తుంది. పోనీ ఉండనీ అక్కడే, ఎవరి ఇంట్లో వాళ్ళంటేనే అందం, సందమూను."

"ఏమాటలు మరీ చిత్రం రత్తమ్మా ఆడ పిల్లకి పుట్టింటి మమత ఎలా పోతుంది, ఆయన రమ్మంటికి మనవు వూసి, మామిడి తోరణాలు కట్టి, కొంగు సంపెల్రారం, కొత్త బట్టలతో కనపడుతూ సంతోషంలో ఉన్నారు. ఊరంతా ఎంతో శోభగా కనపడుతూంది.

రంగయ్య ఇల్లు మాత్రం మూగే వాళ్ళతో నిండా దనపడింది. తూర్పుగా ఉన్న ఆ ఇంట్లో ఇద్దరూ ఎదోక మూల మంచాల మీద పడిఉన్నారు. రంగయ్యకి తెల్లారే సరికి జ్వరం వచ్చేసింది. రత్తమ్మ కూతురి మీద చెంగుతో నగం అంపారు మసుగు బిగించింది.

"ఎండగ కదా! వాకిట్లో ముగ్గన్నా వేశావు కావేం?"

"ఎండగ, ఎవరికి, పీకా, నాకా, ముగ్గు ముక్కు అయిందిగా" అంటూ ముసుగు గట్టిగా బిగించి పడుకుంది రత్తమ్మ, ఇదుగో పాలుగా వచ్చి పలకరించి నిండగ ఫలహారాలు రత్తమ్మ ముందు పెట్టి చక్కపోయారు.

రంగయ్య చేతిలోని ఉత్తరం చూసి రత్తమ్మ ఆదుర్దా పడుతూ నడుమలోకి వచ్చింది.

"అమ్మాయి వ్రాసింది"

"ఏం వ్రాసిందేం?"

"నాన్నగారికి! నమస్కారాలు. నేను చాల కష్టంలో ఉన్నానని మీరూ, అమ్మా, ఊళ్ళో అందరూ అనుకుంటూ ఉంటారని నాకు తెలుసును. నేను సుఖంగా ఉన్నాను. నాకే కొరత లేదు. చదువుకునే రోజుల్లో మాఆయన ఒకమ్మాయిని ప్రేమించారట. తల్లి జబరదస్తు మీద నన్ను చేసుకున్నారు. అయితే నన్ను ఆయనగారు కించెత్తు మాట ఎన్నడూ అనలేదు. ఆపిల్ల మీద దిగులుతో ఆయన ఎప్పుడూ ఆదోలో ఉండేవారు. నాతో మనసిచ్చి ఏమాటలు చెప్పేవారు కాదు. వాళ్లిద్దరికి ఉత్తరాలు జరిగేవి. అన్ని నాకు తెలుసు. ఎన్ని సార్లు మీరు రమ్మన్నా నేను రాలేక పోయాను. వారిని ఒంటిగా విడిచి రాలేక, ఒంటిగా రావడంలో నాకంత ఆనందం కనపడ లేదు. నాఇల్లు, నా సంసారం, నాగుటు, నాలోనే ఉండాలని గుమ్మం కదలలేదు. అత్తగారు వెళ్లమని ఎంతో అన్నారు. ఆపిల్ల కూడా పెళ్లి చేసుకోకుండా దిగులుగా ఉండిపోయిందని విన్నాను. నేను అడ్డము అనుకుని వాళ్లిద్దరూ పెళ్లాడడం మానేస్తే వాళ్లకీ, నాకూ, సుఖంలేదు. అందుకని వాళ్లిద్దరికి పెళ్లి చేసేశాను. లోకానికి వింతగా ఉండ వచ్చును. ఆయన సుఖమే నా సుఖం. తఱచూ పండుపర్వదినాలు నాకు ఎంతో సుఖాన్ని ఆనందాన్ని అందించింది. పండగ నాటి సాయంత్రానికి మేము ముగ్గురం అక్కడికి వస్తున్నాం. బండి పంపు. వచ్చే వారిని అవమానం చేస్తే నాకు చేసినట్టే. అయినా పార్వతి మన ఇంట్లో నాతోనే పెరిగిందిగా.

ఇట్లు
నరమ.

"దీని రోగం నుండా! నాఇంట్లోతిని నా పిల్లకే ఎవరు పెట్టేందా? దాన్నేం చేసినా పాపము ఉందా అంట"

"అరవకు, అనుకోని సంఘటనలు అలావస్తాయి. అమ్మాయి సుఖమే మనకు కావాలి. కొత్త బట్టల్లు తెస్తా నివ్వాన్నా చెయ్యి" అంటూ రంగయ్య నంతో పంతో బయటికి వెళ్లి పోయాడు.

ఇండియా ప్రభుత్వం వ్యాపార సంస్థ స్థాపన

—విదేశ వాణిజ్యాభివృద్ధికి

(మన ప్రత్యేక ప్రతినిధి) న్యూఢిల్లీ, మే 18 —

ఇండియా ప్రభుత్వంవారు, ప్రభుత్వ వ్యాపారసంస్థ (స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్) నెలకొల్పబడినట్టు నేడు ప్రకటించారు. ఇండియా విదేశ వాణిజ్యం, అందులోను కమ్యూనిస్టు కూటానికి చెందిన దేశాలతో వాణిజ్యాభివృద్ధికిగాను ఈ సంస్థ ఉద్దేశించబడింది.

ఈ ప్రభుత్వ వ్యాపార సంస్థకు అనుమతి పొందిన మూలధనం కోటి రూపాయలు. ఒక్కొక్కటి ఎంద రూపాయల విలువ గలిగిన లక్షి షేర్లుగా దానిని విభజించారు దానిలో చెల్లింపబడిన మూల ధనం అయిదు లక్షల రూపాయలు. ఈ సంస్థలో షేర్లుకింద పెట్టుబడి పెటడానికిగాను ఈ పిడాది బడ్జెట్‌లో ఏడిలక్షల రూపాయలు ప్రత్యేకించారు కూడా.

ఈ సంస్థలోని షేర్లన్నీ ఇండియా ప్రభుత్వానికి చెందినవిగానే వుండగలవు. ఈ సంస్థ డైరెక్టర్ బోర్డులోని ప్రతినిధు లందరూ ఇండియా ప్రభుత్వం అధికారులే.

ఏరిక్రమలు. వాణిజ్య శాఖ కార్యదర్శి శ్రీ జి. వి. లాల్ ఈ సంస్థకు చెయిర్మన్. ఆ శాఖలోని జాయింటు సెక్రటరీ శ్రీ సతీశ్ చంద్ర దానికి మేనేజింగ్ డైరెక్టరు. డైరెక్టర్ల బోర్డు సభ్యుల పేరు ఇవి:—

శ్రీ వి. నారాయన్ (ఆర్థిక శాఖలో జాయింటు సెక్రటరీ) శ్రీ వి. నాగేంద్రసింగ్ (నౌకా వాణిజ్య శాఖ డైరెక్టరు—జనరల్) శ్రీ వి.ఎన్ రాజన్ (సప్లయిల శాఖ డైరెక్టర్-జనరల్) శ్రీ హెచ్. డి. సింగ్ (రైల్వేబోర్డు డైరెక్టరు)

ప్రయివేటు లిమిటెడ్ కంపెనీగా పనిచేసే ఈ ప్రభుత్వ వాణిజ్యసంస్థ కొత్త కంపెనీల చట్టం ప్రకారం "ది స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ప్రయివేటు) లిమిటెడ్" అనే పేరుతో నేడు ఢిల్లీలో రిజిస్టరు చేయబడింది. ఈ సంస్థ మెమొరాండంలో పేర్కొనబడిన లక్ష్యాలు, ఉద్దేశ్యాలు ఇవి:—

"ఈ కంపెనీవారు, ఎప్పటికప్పుడు నిర్ణయించే నరుకులను, వస్తువులను ఇండియానుంచి దిగుమతికీ, ఇండియా నుంచి ఎగుమతులు చేయడం, ఇండియాలోను, ప్రపంచంలోని మరితర దేశాలలోను బావి వి కొనడం, అమ్మడం, రవాణా చేయడం ఈ లక్ష్యసిద్ధికి అవసరమైన తదితర వ్యవహారాలు, ఏర్పాట్లు చేయడం."

ఈ సంస్థ రిజిస్టర్డు ఆఫీసు న్యూఢిల్లీలో వుంటుంది.

ఇండియాలో స్ట్రెప్టోమైసిన్ ఉత్పత్తి

లోకసభ అంచనాల సంఘం నివేదిక

న్యూఢిల్లీ, మే 18—ఇండియాలో స్ట్రెప్టోమైసిన్ ఉత్పత్తికి కావలసిన యంత్రసామగ్రిని తెప్పించుకొనడం విషయంలో రాయబారాలను త్వరలో పూర్తి చేయవలసినదిగా లోకసభ అంచనాల సంఘం తన 27 వ నివేదికలో పేర్కొన్నది.

ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుపబడుతున్న హిందుస్తాన్ ఆంటిబయోటిక్స్ లిమిటెడ్, హిందూస్తాన్ ఇన్‌సెక్టిసైడ్ లిమిటెడ్ లకు సంబంధించిన వివరాలను ఈ నివేదిక పేర్కొంటూ, స్ట్రెప్టోమైసిన్ కర్మాగారానికి 8,50,000 డాలర్లు ఖరీదు గల యంత్ర సామగ్రిని తెప్పించడానికి ఆదిలో నిర్దేశించబడిందనీ, అయితే పింప్రీలో పెన్సిలిన్ ఫ్యాక్టరీ నిర్మాణానికి ఈ సందర్భాన కేటాయించబడ మొత్తంలోనూ సరిపోయినందున స్ట్రెప్టోమైసిన్ కర్మాగారానికి యంత్రసామగ్రి పంపబడలేదనీ ఈ నివేదిక పేర్కొన్నది.

పింప్రీ పెన్సిలిన్ ఫ్యాక్టరీ నిర్మాణ భారం 1954 జూన్ మొదటి తేదీనుంచి హిందూస్తాన్ బయోటిక్స్ లిమిటెడ్‌కు మార్చి వేయబడింది.

ఈ ఫ్యాక్టరీ జనరాలర్సుల తయారీలో నిలబడిన జరుగుతున్నదనీ, సిబ్బంది కొంత తగ్గించబడాలనీ, పెన్సిలిన్ ఉత్పత్తికి కావలసిన ముడిపదార్థాల విషయంలో స్వయంపోషకత్వానికి, స్వదేశంలో లభించే మూలికలనే ఉపయోగించడానికి ఎక్కువగా ప్రయత్నం జరగాలనీ నివేదిక సూచించింది.

విదేశాలపోటీకి నిలబడడానికి వీలుగా పింప్రీ పెన్సిలిన్‌కు ఎక్కువ ప్రచారం చెయ్యాలనీ కూడా ఈ నివేదిక పేర్కొన్నది.

అతని వంక చూడండి

అతని ముక్కు జీలపుడుతున్నది గొంతులో జలుబు ఎటుకుంటి. అతడు ఎక్కి మీద కూర్చుంటాడు. లేదా కిటికీవద్దకు పరుగెత్తుతాడు. ఉక్కిరిబిక్కిరిగా వుంటుంది. శ్వాస కోసం తవుళ్లాడుతాడు. నిశ్వాసం ప్రాణంగా వుంటుంది ఉచ్ఛ్వాసం కఠినంగాను, కష్టంగాను వుంటుంది. దగ్గినకొద్దీ చెమటపోస్తుంది. పెదిమలు పాలిపోయినవి. అతని ముఖము చెప్పకయే చెబుతున్నవి.

అదే ఉబ్బసం

అతి దీనమైన స్థితి. అశ్రువులకు గూడ అందనిది.

నవరత్న-కల్ప

అమోఘంగా పనిచేసి, సంతోషమును గూర్చును.

నవరత్న-కల్ప వాడండి

ఇది వజ్రములు, వెంపులు మొదలైన శత రత్నములతో చేయబడింది.

కలిపెట్టిన పాడు కవిరాజ్ పండిత్ సుర్గాదత్ శర్మ వైద్య వాచస్పతి

ఉచిత కరపత్రము లకు వ్రాయండి.

NAVRATNA KALPA PHARMACY, Jullundur City, (India), Grams: Navratna.

పంచబాణ కల్ప

సువర్ణ మిశ్రమము నిత్యాక అతిమాత్రం, మధు మేహము, బ్లడ్ ప్రజర్ బాక రక్తము, కీళ్ళనొప్పులు, నిస్సత్తువ, నరముల బలహీనత, దద, ఆయాసము, మేహము మొదలగు అన్ని వ్యాధులను హరించును, రక్త వుష్టిని, గుండె బలమును యిచ్చు శాస్త్రీయ కొషధము.

20 రోజుల మందు రు. 15/- వి.పి. 1/-

ఇండియన్ మెడిసన్ హౌస్

గవర్నరుపేట, విజయవాడ.2.

శ్రీ మహాలక్ష్మి యాత్రా స్పెషల్. గుంటూరు, కొత్తపేట, పువ్వాడవారి వీధి.

సంపూర్ణ బదరీ బ్రహ్మకపాల కాశీర యాత్రలతో ఉత్తర భారత పూర్ణయాత్ర

(100 క్షేత్రములు) (ప్రొ. గుంటుపల్లి కట్టయ్య (70 రోజులు)

కాశీ యాత్రకు రెండు పూటల భోజనంతో రు. 250/-లు. బదరీ యాత్రకు ప్రత్యేకముగా రు 75/-కాశ్మీరు యాత్రకు రు. 75/-లు. గోదావరి పుష్కరములకు 27-5-56 తేదీన బెజవాడనుండి బయలుదేరును. కొద్ది సీట్లు మాత్రమే గలవు. కాబట్టి వెంటనే రిజిస్ట్రేషనుల ద్వారా రు. 50/-లు అడ్వాన్సు పంపి మీ సీట్లు రిజర్వు చేయించుకొనగోరుతాము.

గుంటుపల్లి కట్టయ్య.

FINE SWISS WATCHES — Gtd. 3 Years.
AT DRASTIC LOW PRICES. Postage Free

నం. 51-10½" సైజు 15 జా సెంటర్ సెకండ్ క్రోం	30/-
నం. 51 ఎ-10½" సైజు 15 జాయల్స్ వాటర్ ప్రూఫ్, షాక్ ప్రూఫ్ సెంటర్/ఎస్ క్రోం స్టీల్ బ్యాక్	42/8
నం. 54-8¾" సైజు 15 జాయల్స్ వాటర్ ప్రూఫ్ షాక్ ప్రూఫ్ సెంటర్/ఎస్ క్రోం స్టీల్ బ్యాక్	44/-
నం 54 ఎ-8¾" సైజు 17 జాయల్స్ వాటర్ ప్రూఫ్ షాక్ ప్రూఫ్ సెంటర్/ఎస్ క్రోం స్టీల్ బ్యాక్	62/-

SETH WATCH CO.
129, Radha Bazar Street, Calcutta—1.



ఆక్టివ్ క్లోరోఫిల్ గల అద్భుతమైన ఆకుపచ్చని 'కోలినోస్' టూత్ పేస్ట్

* దంతక్షయాన్ని కలిగించే క్రిములను అడ్డుకు
* మీ పళ్లను అందముగా మెరిసేటు మెరుస్తూ ఉండేలా ఉంచును
* నోటి దుర్వాసనను తొలగించును
* మీ యిష్టమైన సైజులో ఉండాలి